


## ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే వంటేరు



**కావలి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డితో కావలి మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు వంటేరు వేణుగోపాల్‌రెడ్డి గురువారం భేటి అయ్యారు. గురుశిష్యులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి, వంటేరు వేణుగోపాల్‌రెడ్డిలు ఇద్దరు సియంను కలవడంతో రాజకీయ చర్చనీయాంశానికి దారితీసింది. ఆదాలకు నెల్లూరు రూరల్ బాధ్యతలు అప్పజెప్పడంతో వేణుగోపాల్‌రెడ్డికి ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారన్న ప్రచారం జోరుగా వినిపిస్తోంది. కావలి, ఉదయగిరి నియోజకవర్గాలలో వంటేరు అనుయాయుల, అభిమానుల ఆనందోత్సాహాలకు అవధులు లేకుండాపోయాయి. వైసిపి ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఇక వంటేరు వేణుగోపాలరెడ్డి అవుతారన్న ప్రచారాన్ని కార్యకర్తలు చేపట్టారు.

## దొంగతనం కేసులో సంవత్సరం జైలు, జరిమానా

**కోవూరు,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** సంగం మండలం గంగమ్మ గుడిలో 19-04-2019వ సంవత్సరంలో ఆలయ హుండీ దొంగతనం చేసిన కేసులో నెల్లూరు బోడిగాడి తోటకు చెందిన మల్లికా సీనయ్య అనే వ్యక్తికి ఒక సంవత్సరం జైలు శిక్ష, వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తూ అడిషనల్ జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జె. కాత్యాయని గురువారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు నెల్లూరు బోడిగాడితోటకు చెందిన మల్లిక సీనయ్య సంగం మండలంలోని గంగమ్మ గుడిలో హుండీని అపహరించడమే కాకుండా బీరువాను కూడా ధ్వంసం చేసేలా ప్రయత్నించారు. ఈ మేరకు అప్పటి సంగం ఎస్సై కె. శ్రీకాంత్ కేసు నమోదు ఏసి నిందితుడిని కోర్టులో హాజరు పరిచారు. కోర్టులో నేరం రుజువు కావడంతో గత సంవత్సరం జైలు శిక్ష, వెయ్యి రూపాయలు జరిమానా, జరిమానా కట్టనిచో మరో నెల జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ మాల్యాద్రి వాదించారు.

## సీజనల్ వ్యాదులు ప్రభలుతున్నా అధికారులు పట్టించుకోకపోవటం దారుణం



**నెల్లూరు,ఫిబ్రవరి2 ప్రభాతవార్త-విద్య** నెల్లూరు కార్పోరేషన్ పరిధిలో సీజనల్ వ్యాదులైన డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వంటివి ప్రభలుతున్నా అధికారులు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించటం దారుణమని జనసేన పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి గునుకుల కిషోర్ పేర్కొన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేసేందుకు, పార్టీనీ బలోపేతం చేసేందుకు ఆయన చేపట్టిన పాదయాత్ర గురువారం 21వ డివిజన్ పరిధిలోని జనసేన కార్యకర్త శరవణ ఇంటినుండి ప్రారంబిచారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు వైకాపా పాలనలో అధికార పార్టీ ఎమ్మెల్యేలకు కూడా ప్రానరక్షణ లేకుండా పోయిందన్నారు. స్వేచ్ఛగా మాట్లాడుకునే అవకాశాన్నికూడా ఎమ్మెల్యేలు కోల్పోవాల్సి వచ్చిందని ఇది ప్రజా స్వామ్యానికి తీరని మచ్చ అన్నారు. వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీదర్‌రెడ్డిల ఉదంతమే ఇందుకు ప్రత్యక్ష్యనిదర్శనమన్నారు. పార్టీపై నమ్మకం లేక ఒకో ్క ఎమ్మెల్యే పార్టీనుండి బయటకి వారటం చూస్తున్నామన్నారు. వైకాపాలో అసమ్మమతి జ్వాల రగులుకుందని రానున్న రోజులో ఆ పార్టీ ప్రజాగ్రహానికి గురికాక తప్పదన్నారు. పాలన చేతకాని ముఖ్యమంత్రి జనగ్‌మోహన్‌రెడ్డి రాజీనామా చేయ్యాలన్నారు. నగర పరిస్ధితిలు మరీ దారుణంగా తయారైయ్యాయన్నారు. అభివృద్ది కుంటుపడిదని, సీజనల్ వ్యాదులు వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు తీసుకోవంలో అధికారులుపూర్తిగా విఫలం చెందారన్నారు. 21వ డివిజన్‌లో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారి, ప్రజా స్వామ్యాన్ని కూనీ చేసి మరీ కార్పోరేటర్లుగా గెలిచిన వారు మచ్చుకకి కూడా స్ధానికంగా కనిపించటం లేదన్నారు. సైడుకాలువలు పూడికతీత లేదని, పారిశుద్యం అద్వానంగా తయ్యారైందన్నారు. వెంటనే పారిశుద్యం మెరుగుపరచానలి డిమాండ్‌చేసారు. ప్రజల విశ్వసనీయతను కొల్పోయిన ముఖ్యమంత్రికి పరిపాలించేఅర్హత లేదన్నారు. రానున్న ఎన్నికల్లో తమ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌కు ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శరవణ, సుమంత్, కుమార్, నయిం. హస్స, సతీష్,సాయి, వెంకీ, తులసీ, రామ్, ప్రశాంత్‌గౌడ్, కంధర్, హేమచంద్ర, ప్రసన్న, మౌనేష్, ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయాలే ధ్యేయంగా పని చేస్తాం



**సైదాపురం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** బహుజనుల ఐక్యత కొరకు నిత్యం ప్రజల్లో ఉంటూ వారిని చైతన్యపరుస్తూ మహనీయుల ఆశయాలే ధ్యేయంగా యునైటెడ్ ఫోరం పని చేస్తుందని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీస్ యునైటెడ్ ఫోరం జాతీయ అధ్యక్షుడు డేగా రవిరాఘవేంద్ర తెలిపారు. ఫోరం ఆధ్వర్యంలో బహుజనులంతా ఒక్కటిగా ఉండాలనే ఉద్ధేశంతో ప్రారంభమైన చైతన్య రథయాత్ర సైదాపురం మండలంలో గురువారం 7వ రోజు చీకవోలు, కొమ్మిపాడు, అనంతమడుగు, తూర్పుపూండ్ల గ్రామాల్లో జరిగింది. ఈ సందర్భంగా బహుజన చైతన్య రథయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అనంతరం డేగా రవి రాఘవేంద్ర మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీస్, ఇతర కులాల్లోని పేద ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరించి సామాజిక హక్కుల కోసం పోరాటం చేయడం జరుగుతుందన్నారు. బహుజనుల కోసం నిరంతరం పోరాటం చేస్తూ వారి బతుకుల్లో వెలుగులు నింపి మహనీయుల ఆశయాలకు అనుగుణంగా పని చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల్లోని గిరిజన కాలనీల్లో సిమెంటు రోడ్లు, తాగునీటి సమస్య, ఇలా ఎన్నో సమస్యలు ఉన్నాయని, ఇటువంటి సమస్యలను మా దృష్టికి తీసుకురావడం జరిగిందని తెలిపారు. బహుజనులంతా ఏకమై రాజ్యాధికారం సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫోరం ఉపాధ్యక్షుడు వేగూరు విజయకుమార్, రాష్ట్ర బీసీ విభాగం అధ్యక్షుడు పొట్టేళ్ల పెంచలయ్యయాదవ్, ఫోరం సభ్యులు గూడూరు గోపాల్, మణికుమార్, కుంచం ప్రసాద్, ఉద్దాల అయ్యప్ప, కోడూరు వెంకటేశ్వర్లు, ఇండ్ల కుమారి, కుంచం సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## దళితులకు ఇవ్వాల్సిన భూములు వ్యాపారస్తులకు ఇవ్వకండి



**సీతారామపురం ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** సీతారామపురం దళితులకు కేటాయించాల్సిన భూములను దళితులకు కా కుండా పక్కగ్రామాల వారికి పంపీణి చేయరాదని ముత్యాల నగర్ కాలనీ గ్రామ ప్రజలు మూకుమ్మడిగా తహసిల్దారుగా వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు గత 20 సంవత్సరాలుగా భూమి పంపీణి చేస్తామని పాలకులు అధికారులు చెబుతున్నారు తప్ప. పంపీణి జరగకుండా కాలం వెళ్ల బుచ్చుతున్నారని తెలిపారు. గ్రామంలో రోజురోజుకి జన సంఖ్య పెరుగుతున్న నేపద్యంలో ప్రభుత్వ భూములు పక్క జిల్లాల వారికి వ్యాపారులకు ఇతరులకు అన్యాక్రాంతం అవుతున్నాయని అన్నారు. పేదలు సాగు చేసుకునేందుకు కాకుండా వ్యాపారులకు సొమ్ముగా మారుతున్నాయని తెలిపారు. సర్వే నెంబర్ 70ని 2009లో గ్రామ పంచాయితీ తీర్మానం ద్వారాపంపకానికి సిద్దం చేసినట్టే చేసి కేవలం ఒకరిద్దరికి మాత్రమే పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని తెలిపారు. ఆభూమి వ్యాపారస్తుల చేతికి వెళితే చుట్టుపక్కల ప్రజలు జీవనానికి పశువుల మేతకు ఇబ్బంది పడాల్సి వస్తుందని వారు వాపోయారు. మా గ్రామంలో భూమిలేని లబ్దిదారులను గుర్తించి భూమి పంపీణి చేసినట్లు అయితే మాకుటుంబాలకు న్యాయం చేసినవారౌతరాని తద్వారా వలసలు తగ్గుతాయని వారిపై అధికారులను కోరుతున్నారు.

## ఇన్‌చార్జ్ కౌన్సిల్ సెక్రటరీగా టీపీఆర్‌వో ప్రసాద్



**నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** నెల్లూరు కార్పొరేషన్ కౌన్సిల్ సెక్రటరీ, వార్డు సచివాలయం సెక్షన్ ఇన్‌చార్జ్‌లుగా టీపీఆర్‌వోపీ ప్రసాద్‌ను నియమిస్తూ కమిషనర్ హరిత గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. కౌన్సిల్ సెక్రటరీగా పని చేస్తున్న కె.హేమావతి మెటర్నిటీ సెలవులో వెళ్లడంతో ఆమె పరిధిలో ఉన్న రెండు విభాగాలను టీపీఆర్‌వోపీ ప్రసాద్‌కు అప్పజెప్పారు. గురువారం నాడే ఆయన ఆ బాధ్యతలను స్వీకరించారు.

# ప్రజల ముంగిటకే సంక్షేమ పథకాలు



**వెంకటాచలం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ సంక్షమ పథకాలు నేరుగా పేదవాని ఇంటికి చేర్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని ఇడిమేపల్లి పంచాయతీలో గురువారం జంగాలపల్లి, పలుకూరివారిపాళెం, ఇడిమేపల్లి గ్రామాల్లో గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి నెలా వలంటీర్ల ద్వారా ఇంటివద్దకే పింఛను చేరుస్తున్నామన్నారు. పెద్ద ఎత్తున ఇంటి స్థలాలను కేటాయించి స్థలాలతో పాటు పక్కా గృహాలు కూడా నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో గిరిజనులకు ప్రభుత్వం ఇచ్చే రూ.1.8 లక్షలతో పాటు అదనంగా వడ్డీ లేని రుణం కింద రూ.30వేలు, మంత్రి సొంత నిధులతో రూ.15వేలు అదనంగా గిరిజనుల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయడం జరిగిందన్నారు. సొంతింటి కల సాకారం చేసేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర చరిత్రలో జగనన్న లేఅవుట్‌లు ఏర్పాటు చేసి పూర్తి స్థాయిలో మౌలిక వసుతలను కల్పించి ప్రజలకు ఆహ్లాదకరమైన స్థలాల్లో ఇళ్ల నిర్మిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా మహిళలకు పొదుపు రుణాల కింద చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుస్మిత, తహసీల్దారు కృష్ణ, ఉప ఎంపీపీ కనుపూరు కోదండరామిరెడ్డి, నాయకులు వేమారెడ్డి రఘునందన్‌రెడ్డి, జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి మందల వెంకటశేషయ్య, నాయకులు నాగయ్య, ప్రతాప్, భూపయ్య, శ్రీను, మల్లి, చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.

**టీడీపీ నుంచి వైసీపీలో చేరిక...**

జంగాలపల్లి గ్రామంలోని టీడీపీకి చెందిన ఎస్టీ కుటుంబాలు మంత్రి కాకాణి ఆధ్వర్యంలో వైసీపీ పార్టీలో చేరారు. వెందోటి చిన్నబ్బయ్య, చెంచురామయ్య, పచ్చికాల సుధాకర్, దాదాపు 15 కుటుంబాలు వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. మంత్రి కాకాణి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# ప్రకటన పన్నుల వసూళ్లను వేగవంతం చేయండి



**నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** నగరపాలక సంస్థ పరిధిలోని వాణిజ్య ప్రకటనల ప్రదర్శన పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను కమిషనర్ హరిత ఆదేశించారు. కార్యాలయంలోని కమిషనర్ చాంబర్‌లో పట్టణ ప్రణాళికా విభాగం అధికారులతో కమిషనర్ సమీక్షా సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 2016 సంవత్సరం నుంచి ప్రకటనల పన్నుల బకాయిలను పూర్తిగా వసూలు చేయాలని ఆదేశించారు. పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించిన కోర్టు కేసుల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని, నగరపాలక సంస్థ ఆస్తులపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంచాలని సూచించారు.

**ఆక్రమణ పన్ను వేయండి...**

భవన నిర్మాణాల సమయంలో రోడ్లను ఆక్రమిస్తూ నిర్మాణ సామగ్రి ఉంచినట్లయితే ఆక్రమణ పన్నులను తప్పకుండా వసూలు చేయాలని కమిషనర్ సూచించారు. వివిధ యాడ్ ఏజెన్సీల పన్నుల బకాయిలను ప్రణాళికాబద్ధంగా వసూలు చేసి కార్పొరేషన్ ఆదాయాన్ని పెంచేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. వాణిజ్య ప్రకటనల ప్రదర్శనలకు నగరపాలక సంస్థ సూచించిన మార్గదర్శకాలను యాడ్ ఏజెన్సీలు తప్పనిసరిగా పాటించేలా అధికారులు, సిబ్బంది పర్యవేక్షించాలని సూచించారు. భారీ హోర్డింగ్స్ ఏర్పాటులో నాణ్యతా ప్రమాణాలను యాడ్ ఏజెన్సీలు కచ్చితంగా పాటించేలా జాగ్రత్తలు వహిస్తూ, ప్రజలకు అసౌకర్యం కలగకుండా ప్రకటనలు ఏర్పాటు చేసుకునేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దేశ, రాష్ట్రాభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీని ఆదరించాలి



**కావలి,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** ప్రాంతీయ పార్టీల వల్ల ప్రయోజనం శూన్యమని దేశ, రాష్ట్రాభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి తెలిపారు. కావలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, ప్రముఖ న్యాయవాది చింతాల వెంకట్రావు ఆధ్వర్యంలో గురువారం రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్ర ముగింపును పురస్కరించుకొని సంఘీభావంగా కావలిలో ర్యాలీ నిర్వహించారు. కావలి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీని చేపట్టి ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ కరపత్రాలను అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో చేవూరు దేవకుమార్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్ర దేశానికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. రాహుల్ గాంధీ చేపట్టిన ఈ యాత్రకు సంఘీభావంగా జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలలో ర్యాలీలు నిర్వహించి ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. భారతీయ జనతా పార్టీ నిరంకుశ విధానాలకు, మతవిద్వేషాలకు నిరసనగా మతసామరస్యం కోసం రాహుల్ చేసిన పాదయాత్ర ఎంతో విజయవంతమైందన్నారు. కాంగ్రెస్ పార్టీని విడనాడిన వారందరూ కూడా మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. ప్రాంతీయ పార్టీలు టిడిపి, వైసిపి పాలనలలో రాష్ట్రానికి ఒరిగిందేమి లేదన్నారు. ఈ రాష్ట్రంలో అన్ని వస్తువుల ధరలు పెరిగిపోవడంతో ప్రజలు నానా యాతనలు పడుతున్నారన్నారు. దేశం కోసం ఎంతో పాటుపడిన మాజీ ప్రధానులు ఇందిరా గాంధీ, రాజీవ్‌గాంధీలను తీవ్రవాదులు మట్టుపెట్టినా ఏ మాత్రం వెనుకంజ వేయకుండా సోనియా గాంధీ, ఆమె బిడ్డ రాహుల్ గాంధీలు దేశం కోసం అంకితమయ్యారన్నారు. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ వున్నప్పుడు విడిపోయిన నాయకులు తిరిగి పార్టీలోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీకి అందరు అండగా వుండాలన్నారు. కావలి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అంటే కలికి యానాదిరెడ్డి, యానాదిరెడ్డి అంటే కాంగ్రెస్ పార్టీ అన్న విధంగా వుండేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ చింతాల వెంకట్రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నెల్లూరు రూరల్ వైకాపా పగ్గాలు అందుకున్న ఆదాల



**నెల్లూరు,పిబ్రవరి2 ప్రభాతవార్త-విద్య** గత రెండురోజులగా నెల్లూరు రూరల్ వైకాపా ఇన్‌చార్జ్ నియామకంపై ఏర్పడిన అనిశ్చితికి ఆపార్టీ అధినాయకత్వం గురువారం తెరదించింది. అనేక రాజకీయ, కుల సమీకరణలను బేరీజు వేసుకుని, వైకాపా జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిలతోపాటూ జిల్లాలోని అనేకమంది పార్టీ పెద్దల సలహాలు సూచనలు తీసుకున్న అనంతరం వైకాపా అధినేత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నెల్లూరు రూరల్ బాధ్యతలను ప్రస్తుత ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి అప్పగించారు. ఈ మేరకు విజయవాడలో ప్రభుత్వ సలహాదారుడు సజ ్జల రామకృష్ణారెడ్డి,రీజనల్ కోఆర్డినేటర్ బాలినేని శ్రీనివాస్ రెడ్డిలు విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి ప్రకటించారు. నెలూరు రూరల్‌లో తమ పార్టీ భవిష్యత్ దృష్టా అన్నీ సమీకరణలను చూసుకుని సీనియర్ నాయకులు ఆదాల ప్రభాకర్‌రెడ్డిని ఇన్‌చార్జ్‌గా నియమించటం జరిగిందన్నారు. 2024 ఎన్నికల్లో రూరల్ ప్రాంతంలో గెలుపే లక్ష్యంగా ఆయన పనిచేయనున్నారని వారు తెలిపారు. అలాగే రూరల్ పరిధిలోని వైకాపా నాయకులు, కార్పోరేటర్స్, మండల స్థాయి నాయకులు ఆదాలకు పూర్తిగా సహకరించాలని ఆదేశించారు. ఎమ్మెల్యేల ఫోన్ సంభాషలను చాటుగా వినాల్సిన దుస్తితి వైకాపా ప్రభుత్వానికి పట్టలేదని, దీనిపై విచారణ చేయిస్తామన్నారు. అనంతరం ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతు తన సుధీర్గ రాజకీయంలో అనేక ఎత్తు పల్లాలు చూయటం జరిగిందని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తనపై పెట్టుకున్న నమ్మకాన్ని ఓమ్ము కానివ్వకుండా రూరల్‌లో పార్టీ గెలుపుకుకోసం కృషిచేస్తామని స్పష్టంచేశారు. నేటి నుండి రూరల్‌లో కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి పాటుపడతామన్నారు. కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రభుత్వంపై ఆరోపణలు చేయటం సరైన పద్దతి కాదని అభిప్రాయం వ్యక్తంచేశారు. నెల్లూరు రూరల్ ఇన్‌చార్జ్ పదవికోసం ఎంతో మంది హేమా హేమీలు పోటీ పడిన ముఖ్యమంత్రి ఈ అవకాశాన్ని తమనే ఇవ ్వటం సంతోషంగా ఉందన్నారు. 2024 ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.

**ఆదాల నివాసం వద్ద నాయకులు, కార్యకర్తల సంభరాలు:**

అనేక నాటకీయ పరిణామాల మద్య నెల్లూరు రూరల్ ఇన్‌చార్జ్ పగ్గాలను ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి దక్కించుకోవం, అందులోను స్వయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడి ఆదాల నాయకత్వాన్ని దృవీకరిస్తూ మాట్లాడటంతో ఎంపీ ఆదాల వర్గీయులు సంభరాలు జరుపుకున్నారు. మినిబైపాస్‌లోని ఆయన కార్యాలయాని ఆపార్టీ నాయుకలు, కార ్యకర్తలు చేరుకుని భాణా సంచా పేల్చి వారి ఆనందాన్ని పంచుకున్నారు. రానున్న ఎన్నికల్లో రూరల్‌లో గెలుపుకోసం పనిచేస్తామని వారు స్పష్టంచేశారు. తమ నాయకుడిని రూరల్ ఇంచార్ ్జగా నిమయించినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. సంబరాలు జరుపుకున్నవారిలో కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట శశిదర్‌రెడ్డి, విజయాడెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, నాయకులు స్వర్ణావెంకయ్య తదితరులు ఉన్నారు.

# కావలి ఆర్టీసి డిపో డ్రైవర్లకు జిల్లా స్థాయి పురస్కారం



**కావలి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** కావలి ఆర్టీసి డిపో డ్రైవర్లు జిల్లా స్థాయి పురస్కారాలు అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నిర్వహిస్తున్న 34వ రోడ్డు భద్రతా వారోత్సవాల ముగింపు కార్యక్రమం నెల్లూరు ఆర్టీసి కాంప్లెక్స్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి ఆర్టీసి డిపోకు సంబంధించిన నలగురు డ్రైవర్లు ప్రమాదరహిత డ్రైవర్ అవార్డు అందుకున్నారు. పి.వెంకటేశ్వర్లు 33 సంవత్సరాల 7 నెలల 7 రోజులు డ్రైవర్ సర్వీసు కాలంలో ప్రమాదరహితంగా బస్సు నడిపి జోన్ స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచి అవార్డు అందుకున్నాడు. డ్రైవర్లు జి.శ్రీనివాసులు 26 సంవత్సరాల 7 నెలల 26 రోజులు, యం.రవీంద్ర 25 సంవత్సరాల ఒక నెల 6 రోజులు, కె.తిరుమలరావు 24 సంవత్సరాల 11 నెలల 26 రోజుల సర్వీసు కాలంలో ఒక్క ప్రమాదం లేకుండా బస్సు నడిపారు. దీంతో వారిని జిల్లా ఆర్టీసి అధికారులు ఘనంగా సత్కరించారు. నగదు బహు మతి, ప్రశంసా పత్రం, శాలువలు, పూలమాలలతో వారిని జోనల్ మేనేజర్ ఆదాం సాహెబ్, డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ చందర్, నెల్లూరు ట్రాఫిక్ డిఎస్పీ, జిల్లా పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసర్ శేషయ్య, డిప్యూటీ ట్రాఫిక్ మేనేజర్ చిరంజీవిరావులు ఘనంగా సత్కరించారు. కావలి డిపో అసిస్టెంట్ మేనేజర్ కె.వి.ఆర్.బాబు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ దాకారపు రవిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## పేర్నేటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డిని గెలిపించండి

**బుచ్చి ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** మంచి వ్యక్తి, ప్రజలకోసం పాటు పడే వ్యక్తి పేర్నేటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డి అని ఆయనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని 7 వవార్డు కౌన్సిలర్ షేక్.షకిలాబేగం,మైనార్టీ నాయకులు షేక్ అల్లాబక్షు ప్రజల్ని అభ్యర్ధించారు. 7 వార్డులో వారు పర్యటించారు. ఎంఎల్‌సి అభ్యర్ధి పేర్నేటి శ్యాం ప్రసాద్‌రెడ్డికి విజయం తధ్యమని అన్నారు. ఈకార్యక్రమంలోమైనార్టీనాయకులు గౌస్‌భాషా, చాన్‌భాషా, మోహిడ్‌బాషా, ఫయాజ్, ఇలియాజ్, ముస్తాక్, షాకిర్, మన్సూర్, జావిద్ తదితరులు పాల్గోన్నారు

## సచివాలయాన్ని పరిశీలించిన ఇఒపిఆర్‌డి



**సంగం ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** సంగం మండలం అన్నారెడ్డిపాళెం సచివాలయాన్ని ఇఒపిఆర్‌డి అప్పాజీ పరిశీలించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు సచివాలయ సిబ్బంది తప్పకుండా డ్రస్‌కోడు పాటించాలని సూచించారు. అలాగే ప్రతి రోజు 3 నుండి 5 వరకు స్పందన అర్జీలు స్వీకరించాలని అన్నారు. బయోమెట్రిక్ ఖచ్చితంగా ఉండాలని అన్నారు. ప్రస్తుతం సచివాలయ సిబ్బందికి సెక్రటరీ సిఎల్ ఇవ్వవచ్చునని చెప్పారు. అన్ని రిజిష్టర్లు సక్రమంగా మైన్‌టెన్స్ చేయాలని ఆయన సూచించారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటు ప్రభుత్వం ఎప్పటికప్పుడు అమలు చేస్తున్న సంక్షేమపధకాల గురించి వివరించాలని ఆయన సూచించారు.ఈకార్యక్రమంలో సెక్రటరీ రమేష్‌బాబు,మక్తాపురం సెక్రటరీ అరుణ సచివాలయం సిబ్బంది పాల్గోన్నారు.

## రవితేజా లేని లోటు తీర్చలేనిది



**సంగం ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** రవితేజా అర్కెస్ట్రా అధినేత మద్దిశెట్టి రవితేజా లేని లోటు తీర్చలేనిదని కళాకారులు ఆవేదన వ్యక్తం చేశారు.సంగం మండలం అన్నారెడ్డిపాలెం గ్రామంలో జరిగిన ఆయన సంతాప కార్యక్రమంలో కళాకారులు పెద్దఎత్తున పాల్గోన్నారు.ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనతి కాలంలోనే జిల్లాలో మంచి గుర్తింపు తెచ్చుకున్న రవితేజా ఇక లేరు అన్న వార్త తమను ఎంతో కలిచి వేస్తుందని అన్నారు.రవి మంచితనానికి మారు పేరు అని వారు అభివర్ణించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో కళాకారులు జీవన్,కేదార్,విజయ్,శేఖర్,శేషు, నాగేశ్వరి,సునీల్, హజరత్ తదితరులు పాల్గోన్నారు.

## జువ్వలదిన్నెలో కొనసాగిన విష్ణు శంఖారావం

**బిట్రగుంట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** బోగోలు మండలం జువ్వలదిన్నె గ్రామంలో గురువారం మాజీ శాసన సభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో విష్ణు శంఖారావం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే తనకు ఈ సారి అసెంబ్లీ ఎన్నికల్లో అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం ఇకపై ప్రజా సమస్యల పరిష్కారం కొరకు వారంలో రెండు రోజుల పాటు గ్రామాలలో విస్తృతంగా పర్యటించి తనకున్న పరిచయాల్ని గుర్తు చేసుకొని వారి సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు. వయోభారం దృష్ట్యా చివరి సారిగా పోటీ చేసే తనను అందరు ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమానికి ప్రజల నుండి అన్యూహ్యా స్పందన లభించింది. ఆయన వెంట ముఖ్యఅనుచరులు అనంతరాజు బాలకృష్ణరాజు, గ్రామ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## వైసీపీ, బీజేపీ పాలనలో అంతా మోసం




**కోవూరు,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంలో అధికారంలో ఉన్న బీజేపీ, వైసీపీ పాలనలో దగా, వంచన, మోసం తప్ప ఇంకేమీ లేవని కోవూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. మహేష్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం పంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాల్లో గురువారం ఇంటింటి ప్రచార కార్యక్రమాన్నిచేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ 4 వేలకు పైగా కిలోమీటర్లు జోడో పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీని మరింత బలపరిచారన్నారు. ప్రజలు కూడా కేంద్ర రాష్ట్ర ప్రభత్వాలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాల గురించి పూర్తిగా అవగాహన చేసుకోవాలన్నారు. ఈ దేశానికి గతంలో కాంగ్రెస్ పార్టీ ఏమి చేసిందో ఒకసారి ప్రతి ఒక్కరూ మననం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హుసేన్ బాషా, చలమయ్య, సుధాకర్, విష్ణు, మురళి, తేజ, మల్లికార్జున్‌రెడ్డి, వెంకట్రావు, చంద్రశేఖర్, తదితరులు ఉన్నారు.

## పొదుపు గ్రూపులకు రుణాలు అందించేలా దృష్టి



**కోవూరు,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలు చేసుకుంటున్న పొదుపు గ్రూపు సభ్యులకు బ్యాంకు ద్వారా రుణాలు అందించేలా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు కూడా తగు చొరవ తీసుకోవాలని వెలుగు ఏపీఎం వెంకటస్వామి అన్నారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయంలో గురువారం కోవూరు పరిధిలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా లబ్దిదారులు పొదుపు గ్రూపుల్లో సభ్యులుగా లేకపోతే అటువంటి వారిని గుర్తించి వారిని కూడా పొదుపు గ్రూపుల్లో సభ్యులుగా చేర్పించేలా వీవోఏలు తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అసిస్టెంట్ల వారీగా పొదుపు గ్రూపుల్లో సభ్యులుగా ఉన్న వారి వివరాలను ప్రత్యేకంగా చర్చించారు.

## వైభవంగా పూలంగి సేవ



**కోవూరు,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న షిరిడీ సాయిబాబా మందిరంలో గురువారం స్వామివారికి ఆలయ ప్ర ధాన అర్చకులు జగదష్ స్వామి ఆధ్వర్యంలో అబి. షేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో ని ర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నుల పండువగా చేపట్టారు.. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పచ్చిపాల సుజాత, ఆలయ ట్రీస్టీ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, విజయలక్ష్మి దంపతులు , భక్తులు ఉన్నారు.

## రుణాలు తీసుకోలేదంటు తహసిల్దారుకి ఫిర్యాదు



**ఉదయగిరి ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** ఉదయగరి మండల బసినేనిపల్లిలోని ఒ బ్యాంకు మేనేజర్ 2003లో దుత్తలూరు మండలం కొత్తపేట గ్రామానికి చెందిన 23 మంది లబ్దిదారులకు పాడిపశువులు,పాల ఉత్పత్తుల మీద, ఒక్కోక్కరి పేరు మీద 50 వేల రూపాయాలు లోను ఇప్పించినట్లు రికార్డులు సృష్టించారు. ఆడబ్బులన్ని ఆయన స్వాహా చేసి బాధితులకు కోర్టుద్వారా జనవరి 27-2023 తేదిన నోటీసులు ఇచ్చారు.నోటిసులు అందుకున్న బాధితులు మేము ఆ బ్యాంకు నుండి ఒక్కరూపాయి కూడా లోను తీసుకోలేదని మమ్మల్ని మోసగించారని లబోదిబో మన్నారు. ప్రస్తుతం ఒక్కోక్కరు 97 వేల రూపాయాలు కట్టాలని నోటీసులు ఇచ్చారని బాధితులు వాపోయారు. రుణం కట్టని పక్షంలో తమ ఆస్తులు జప్తు చేస్తామని కోర్టు నోటీసులు అందాయని వారు తెలిపారు.ఈ సందర్బంగా బాధితులు ఉదయగిరి సిపిఎం నాయకులు కాకు వెంకటయ్యతో కలిసి సర్కిల్ ఇనస్పెక్టర్ గిరిబాబును,తహసిల్దారు సానా శ్రీనివాసులురెడ్డిని కలిసి తమకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. తమకు న్యాయం చేయాలని కోరారు. అందుకు అధికారులు తగు విచారణ జరిపి న్యాయం చేస్తామని హామి ఇచ్చారు.

## చెత్త నుండి సంపద కేంద్రాన్ని పరిశీలించిన ఎంపిడిఒ



**ఉదయగిరి ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** ఉదయగి రిమండలలోని కొండాయపాలెం పంచాయితీ నందు చెత్త నుండి సంపద కేంద్రాన్ని ఎంపిడిఒ ఐజాక్ ప్ర వీణ్ పరిశీలించారు .ఈ సందర్బంగా ఆయన మా ట్లాడుతు చెత్త నుండి సంపద కార్యక్రమాన్ని బాగా నిర్వహించాలని గ్రీన్ అంబాసిడర్లు ఆయన సూచిం చారు. గ్రీన్ అంబాసిడర్లు పని బాగా చేయలని చెప్పారు.కొండాయపాళెం పంచాయితీని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజల నుండి సహకారం తీసుకోవాలని సూచించారు.ఈకార య్రక్రమంలో కొండాయపాళెం గ్రా మ కార్యదర్శి నాగూరుబీ,గాజుల ఇమ్రాన్ తదితరులు పాల్గోన్నారు.

## అవినీతి,అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ టి.డి.పి నేతలు



**దగదర్తి,ఫిబ్రవరి2,ప్రభాతవార్త:** భూకబ్జాలు అక్రమమైనింగ్ అదికారుల బదిలీలలో చేతివాటం కాట్రాక్టు పనులలో కమీషన్లు వెరచి అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రష్ టి.డి.పి నాయకులని దగదర్తి మండల వై.సి.పి నేతలు దుయ్యబట్టారు.మండల పరిషత్ అద్యక్షుడు తాళ్ళూరు ప్రసాద్‌నాయుడు ఆద్వర్యంలో గురువారం వారి స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేఖర్ల సమావేశంలో మండలంలోని ముఖ్యనేతలు మాట్లాడారు.ప్రస్తుతం కావలి నియోజకవర్గ టి.డి.పి ఇన్‌చార్జ్‌గవున్న మాలేపాటి సుబ్బానాయుడు వార్డుమెంబర్‌కు ఎక్కువ,పంచాయతీకి తక్కువన్నారు.

మండలంలోని విమానాశ్రయ భూముల పరిహారం పంపిణీలో ముడుపులు తీసుకున్నాది వాస్తవమా కాదా అన్నారు.జిల్లాలోని అధికారుల బదిలీలలో బీదా రవిచంద్రకు మద్యవర్తిత్వం నెరిపి పైసలు దండుకున్నది నిజంకాదా అన్నారు.మండలంలోని పలుగ్రామాలలో అడంగల్‌లు ముటేషన్‌లు చేయిస్తామంటు టి.డి.పినాయకులు జలదంకి శ్రీహరినాయుడుని అడ్డంపెట్టుకొని నగదు వసూలుచేసి రైతు లకు పనిచేయించకుండ కోట్లాదిరూపాయలు దండుకున్నది వాస్తవంకాదా అన్నారు.మండలంలోని పి.పికుంట పంచాయతి పరిదిలో సాగునీటి చెరువులో గ్రావెల్‌తవ్వి ఆగుంతల్లోపిడి ఇద్దరు పిల్లలు ప్రాణాలు వదిలినిమాట అవాస్తవమా అన్నారు.2019లో చివరిదఫా భూపంపిణిఅంటు షుమారు వెయ్యి ఎకరాలకు ఎకరానికి యాబైవేలచొప్పున వసూలు చేసింది మీరుకాదా అన్నారు.సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వెంకటాచలం మండలంలో గ్రావెల్ తవ్వకాలు గూడూరు,నెల్లూరు డివిజన్‌లలో అక్రమంగా సిలికాలను తరలించినమాట వాస్తవంకాదా అన్నారు.దగదర్తి గ్రామానికి చెందిన చేబ్రోలు వెంకటసురేష్‌వద్ద పొలాన్ని చదునుచేయిసానని చెప్పి జలదంకి శ్రీహరినాయుడు 80లక్షల నగదుతీసుకొని సరైన సమాదానం చెప్పకపోవడంతో సదరురైతు తమపార్టీ కార్యకర్తేకాదా,పొలంచదును చేసుకునేందుకు గ్రావెల్ తోలుకుంటుంటే ఎమ్.ఎల్.ఎపై నిందలుమోపుతున్నారని ఇదిఎంతవరకు సమంజసం అన్నారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర పోలీస్‌హౌసింగ్‌బోర్డు డైరెక్టర్ పోలెపల్లి అనిల్‌కుమార్‌రెడ్డి,బోడుగులపాడు ఎం.పి.టి.సి మహేష్‌నాయుడు,మనుబోలుపాడు ఎం.పి.టి.సి మోహన్‌రెడ్డి,ఆగ్రామ వై.సి.పినేత శ్రీనివాసులరెడ్డి,చిరసాని వరుణ్‌రెడ్డి,తడకలూరు సర్పంచ్ గిరినాయుడు,తదితరులు పాల్గొన్నారు.

## రేపు అంగన్‌వాడీల ఖాళీల భర్తీకి ఇంటర్వూలు



**రాపూరు,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** రాపూరు మండంలలో ఖాళీగా వున్న రెండు అంగన్‌వాడి కేంద్రాల ఉద్యోగులను భర్తి చేసేందుకు ఫిబ్రవరి 4వ తెది శనివారం నెల్లూరు ఆర్డీఓ కార్యలయంలో ఇంటర్వూలు నిర్వ హి స్తున్నట్లు ఐసిడిఎస్ సిడిపిఓ టి.అరుణ తెలిపారు.రాపూఇంటర్వూలకు హజరయ్యేవారు కాల్ లెటర్‌లు, విద్యార్హత ధృవపత్రాలు,అధార్, ,తహశిల్దార్‌తో ధృవీకరించినకుల, ఆధాయ, నివాస సర్టిపికేట్లు, మీసేవ లేక ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసిన రసీదులతో ఇంటర్వూలకు హాజరు కావాలని ఆమె సూచించారు.

## యంపీపి చెన్ను ఆధ్వర్యంలో ఆనం నివాసానికి నేతలు




**రాపూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** రాపూరు మండల ప్రజా పరిషత్ ఆధ్యక్షుడు చెన్ను బాలకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వైసిపి నాయకులుగురువారం వెంకటగిరి ఎమ్మేల్యే ఆనం రామనారాయణ రెడ్డిని కలిసేందుకు నెల్లూరు తరలి వెళ్ళారు. ఇటీవల జరిగినపరిణామాలతో రాపూరు మండలంలో వైసిపిలోనే పార్టీ నాయకులను కోత్తగా నియోజవకర్గ సమన్వయకర్తగా నియమితులైనవారు ఇబ్బందులకు గురిచేస్తుండటంతో వారి భాదను చెప్పు కునేందకు వారంతా కలసి చెన్ను బాలకృష్ణా రెడ్డి ఆద్వర్వంలో ఎమ్మేల్యేఆనం రామ నారాయణ రెడ్డి నివాసానికి బయలు దేరి వెల్లారు. అక్కడ ఎమ్మేల్యేను కలసిన యంపీటీ సిలు,సర్పంచ్‌లు మండలంలో జరుగుతున్న పరిణామానాలను ఆయనకు వివరించారు. తామంతా వైసిపిలో వున్నప్పటికి కోంత మందిగ్రామ సచివాలయాల కన్వినర్‌లుగా వున్న తామందరిని తోలగించి కోత్తవారిని నియ మించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఆయన అందరూ కలసి యంపీపీ చెన్ను బాలకృష్ణా రెడ్డి నాయకత్వంలోనే పని చేయాలని నాయకులకు,కార్యకర్తలకు,యంపీటీసీలకు, సర్పంచ్‌లకు సూచించారు. ఈ కార్యక్రమంలో పెంచలకోన దేవస్థానం ఛైర్మన్ చెన్నుతిరిపాల్ రెడ్డి, మాజీ ఛైర్మన్ నెల్లూరు రవీంధ్రా రెడ్డి, రాపూరు సోసైటీ మాజీ ఛైర్మన్ చెన్ను బాస్కర రెడ్డి, మండలంలోని యంపీటీసిలు,సర్పంచ్‌లు, పెద్ద ఎత్తున పార్టీ నాయకులు,కార్యకర్తలు వున్నారు.

## వచ్చే ఏడాది మరింత మంది అవార్డులు సాధించాలి

**రాపూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** వచ్చే స్వాతంత్ర దినోత్సవం, గణతంత్ర దినోత్సవ వేడుకలలో రాపూరు మండలంలోని మరింత మందిఅవార్డులు సాధించాలని రాపూరు యంపీపీ చెన్ను బాలకృష్ణా రెడ్డి కోరారు. ఇటీవల జాతియ గణతంత్ర దినోత్సవ వేడుకలలు జిల్లా కలెక్టర్ కెవి. చక్రధర్ బాబు చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగులగా అవార్డులు అందుకున్న మండలంలోనిముగ్గురు సచివాలయం సిబ్బందికి యంపీడీఓ కార్యలయంలో ఆత్మియ సత్కారం నిర్వహించారు. ఈ సందర్బంగాఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ అవర్డులను రాపూరు మండలంలో ముగ్గురు సచివాలయం సిబ్బంది అందుకోవడం అభినందనీయమన్నారు. వచ్చే ఏడాదికి ప్రతి సచివాలయం నుండి ఒక్కరైనా అందుకునేలా ప్రయత్నంచేయాలని కోరారు. అనంతరం అవర్డు గ్రహితలైన రాపూరు బిట్ 3 డిజిటల్ అసిస్టెంట్ బి. హరికృష్ణ, సిద్దవరంసచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ యస్‌కె. జావీద్, శానాయపాళెం సచివాలయం సర్వే అసిస్టెంట్ వై.గోపికి యంపీపీచెన్ను బాలకృష్ణా రెడ్డి శాలువాకప్పి, పూలమాల వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యంపీడీఓ ఆమోష్‌బాబు, తహశిల్దార్ శ్యాంసుందర్ రాజు, ఇఓపిఆర్‌డీ వీర్రాజు, పిఆర్ ఎఇ వాసు, పలువురు సచివాలయం సిబ్బంది, పలువురు వైసిపి నాయకులు పాల్గోన్నారు.

## వలంటీర్లు సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలి



**సైదాపురం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** గ్రామ సచివాలయాల్లో విధులు నిర్వర్తిస్తున్న వలంటీర్లు, సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ తెలిపారు. మండల పరిధిలోని రామసాగరం సచివాలయాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాజరు పట్టికలను, రిజిస్టర్‌లను, సేవా సర్వీసులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశంతో గ్రామాల్లో సచివాలయ వ్యవస్థను తీసుకురావడం జరిగిందని, సచివాలయంలో విధులు నిర్వర్తించే సిబ్బంది, వలంటీర్లు ప్రజలకు అందుబాటులో ఉంటూ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి చేరువయ్యేలా విధులు నిర్వర్తించాలని తెలిపారు. కొన్ని సచివాలయాల్లో కచ్చితంగా వలంటీర్ల పని తీరులో మార్పు రావాలన్నారు. ఎవరైనా విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రామసాగరం సచివాలయంలో ఇద్దరు వలంటీర్ల పనితీరు బాగలేనందున వారిపై చర్యలు తీసుకోనున్నామన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది నాగమణి, కార్తీక్ రాజు తదితరులు ఉన్నారు.

## ఆన్‌లైన్ మోసాలపై జాగ్రత్తలు పాటించాలి



**సైదాపురం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న ఆన్‌లైన్ మోసాలు, ఆన్‌లైన్ రుణ యాప్‌లపై ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సైదాపురం ఎస్ఐ ఉమాశంకర్ తెలిపారు. మండల పరిధిలోని చీకవోలు గ్రామాన్ని గురువారం సందర్శించి గ్రామస్థులకు సమాజంలో జరుగుతున్న మోసాలపై వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో సైబర్ నేరాలు ఫేక్ లోన్ యాప్‌లపై ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ఫేక్ లోన్ యాప్‌లపై కాల్ సెంటర్ వారు ఎవరైనా ఇబ్బందులు పెడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. చైన్ స్నాచింగ్, జీవాలు దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో ఎవరైనా అనుమానంగా కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని తెలిపారు. అదేవిధంగా దిశ యాప్‌లపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు.

## రూ.10 లక్షలతో సిసి రోడ్డుకు శంకుస్థాపన



**వింజమూరు,ఫిబ్రవరి 2 ప్రబాతవార్త** వింజమూరు మండలం ఆరివిటీ కిక్కిపురంలో గురువారం రూ.10 లక్షల వ్యయంతో వేయనున్న సిసి రోడ్డుకుసర్పంచ్ దాట్ల రమణా రెడ్డి, సోసైటీ ఛైర్మన్ జూపల్లి రాజారావు, కన్వినర్ రేవూలూరి శ్రీనివాసుల రెడ్డిలు శంకుస్థాపనకావించారు. ఈ సందర్భంగా సోసైటీ ఛైర్మన్ జూపల్లి రాజారావు మాట్లాడుతూ ఇటీవల ఆరివిటీకిక్కిపురంలో జరిగినగడప,గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఏమ్మేల్యే మేకపాటి చంధ్రశేర్ రెడ్డి,ప్రచార కార్యదర్శి శాంతకుమారి దృష్టికిగ్రామస్తులు రోడ్డు సమస్యను తీసుకువెల్లడంతో స్పందించిన ఎమ్మేల్యే మేకపాటి పంచాయితీలోని రూ.10 లక్షలతోయుద్ద ప్రతిపాదికన రోడ్డు నిర్మాణ పనులు చేపటాట్టలని ఆధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. అందులో బాగంగానే నిర్మాణ పనులను త్వరితగతిన పనులు చేపట్టి పూర్తి చేయడం జరుగుతుందన్నారు. అలాగే గ్రామంలోని యం.శ్రీలక్ష్మీ తల్లితండ్రులను కోల్పోయి ఒంటరిగా వున్న ఆమె భాదలను చూసి ప్రచార కార్యదర్శి శాంతకుమారిఆ నాడు రూ. 1లక్ష నగదును బ్యాంకులో డిపాజిట్ చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. శ్రీలక్ష్మీకి ఇచ్చిన హామీమేరకు నగదును డిపాజిట్ చేసి బాండు ఆందజేయడం జరిగిందన్నారు. అలాగే వికలాంగుడైన గంగపట్న నాగయ్యకుప్రభుత్వం నుండి ఫింఛన్ మంజూరు అయ్యే వరకు ప్రతి నేల రూ. 2వేలు అందిస్తామని ఎమ్మేల్యే తెలిపారన్నారు.అలాగే మానసిక వికలాంగుడైన రమేష్‌కు రూ. 3వేలు ఏమ్మేల్యే అందించడం జరిగిందన్నారు. ఇచ్చిన హామీలనునేరవేరుస్తూ ఏమ్మేల్యే మేకపాటి చంధ్రశేఖర్ రెడ్డి ముందంజలో వున్నారన్నారు. మండలంలోని అన్ని ప్రాంతాలనుఅభివృద్ధి చేయడమే ఏమ్మేల్యే మేకపాటి లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోండపల్లి రమేష్, అన్నపరెడ్డిశ్రీనివాసుల రెడ్డి, గ్రామస్తులు పాల్గోన్నారు.

## వాస్తుతో విద్యుత్ స్తంభం ఆక్రమణ



**కోవూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** వాస్తు నెపంతో ఓ వ్యక్తి విద్యుత్ స్తంభాన్నే ఆక్రమించి ప్రహరీ గోడ నిర్మిస్తున్న సంఘటన కోవూరు పంచాయతీ పరిధిలోని సాయిబాబా మందిరం సమీపంలో గురువారం నెలకొంది. ఈ ప్రాంతానికి చెందిన భాస్కర్‌రెడ్డి అనే వ్యక్తి ఇంటి నిర్మాణం చేపడుతున్నాడు. ఈ నేపథ్యంలో ఆ వ్యక్తి ఇంటికి ఈశాన్య ప్రాంతంలో ట్రాన్స్‌కో శాఖకు సంబంధించిన విద్యుత్ స్తంభం ఉంది. ఆ స్తంభాన్ని తొల గించాలని ఇది వరకే ట్రాన్స్ శాఖకు వినతిపత్రం ఇచ్చారు. ఈ నేపథ్యంలో గురువారం ఆ స్తంభంతో సహా కొంత స్థలాన్ని ఆక్రమించుకుని ప్రహరీ గోడ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. విషయం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి శివకుమార్, గ్రామ సర్వేయర్లు సంఘటనా స్థలానికి వెళ్లి ఆ స్థలాన్ని సర్వే చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. కేవలం వాస్తు కారణంగా స్తంభాన్ని ఆక్రమించుకోవడం పట్ల స్థానికులు సైతం తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ శాఖ స్తంభం ఆక్రమణలో ఉన్న విషయమై ట్రాన్స్‌కో డీఈ సతీష్‌బాబును **వివరణ కోరగా..** ఆ విద్యుత్ స్తంభం గతంలో 30 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిందని, ఆ స్థలం ప్రభుత్వానిదా అనే విషయమై పంచాయతీ కార్యదర్శికి లేఖ రాయడం జరిగిందన్నారు.

## 86వ రోజుకు చేరిన గడపగడపకు మన ప్రభుత్వం



**కావలి రూరల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం కావలి రూరల్ మండలం అన్నగారిపాళెం పంచాయతీ మామిళ్ళదొరువు గ్రామంలో 86వ రోజు గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొని గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయనకు గ్రామస్తులు బ్రహ్మరథం పట్టి మహిళలు హారతులు ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందరికి అందుతున్నాయని చెప్పడం సంతోషంగా వుందన్నారు. ఆయనకు ఎల్లవేళలా అండగా వుంటామని వారు తెలియజేయడం చెప్పుకోదగ్గ విషయమన్నారు. గతంలో పాలకులు శిలాఫలకాలకే పరిమితమయ్యారన్నారు. ఈ గ్రామంలో ఎటువంటి అభివృద్ధి చేపట్టలేదన్నారు. గ్రామంలోని ఎస్టీ కాలనీలో రోడ్డు పనులు త్వరలో ప్రారంభిస్తామన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందరికి మేలు చేస్తున్నారని ప్రతిపక్షాలు పనిగట్టుకొని మాట్లాడటం సరైన విధానం కాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కావలి ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్‌యాదవ్, వైసిపి నాయకులు కొమరగిరి రాజు, కిషోర్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కావలి మండల సామాజిక తనిఖీ ప్రజావేదిక



**కావలి రూరల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** కావలి మండల 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కావలి ఎంపిడివో కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ ప్రజావేదికలో ప్రొసిడింగ్ అధికారి వి.సంజీవరావు, ఎపిడి మృదుల, ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బరావు, జిల్లా విజిలెన్స్ అధికారి ఇ.వేణుగోపాల్, క్వాలిటీ కంట్రోల్ ఇఇ ఇ.వేణుగోపాల్, అంబుడ్స్‌పర్సన్ ఎస్.ఆర్.పి.కాంతయ్య, జెడ్పీటీసీ సభ్యులు జంపాని రాఘవులు, ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, మండల స్థాయి అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు. అన్ని గ్రామ పంచాయతీల నుంచి ఉపాధి హామీ పథకానికి సంబంధించిన ఆడిట్ రిపోర్టులు ఈ సమావేశంలో చర్చించారు. రికార్డులు సరిగా నిర్వహించలేదని కొంతమంది ఫీల్డ్ అసిస్టెంట్లకు జరిమానా విధించారు. కంప్యూటర్ ఆపరేటర్లపై కూడా ఆగ్రహించి జరిమానాలు విధించారు. పనులు జరిగిన విధానం, కూలీలకు అందిస్తున్న వేతనాలు బట్టి సంబంధిత అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లు సరిగా రికార్డులు నిర్వహించనందున 50 వేల 580 రూపాయలు జరిమానా, కొన్ని ఇంటి స్థలాలు లెవలింగ్ చేయుటకు లీడ్ ఎక్కువగా ఇచ్చినందుకు కాంట్రాక్టర్ దగ్గర నుండి 3 లక్షల 40 వేల 380 రూపాయలు జరిమానా విధిస్తూ సంబంధిత కాంట్రాక్టర్ దగ్గర నుండి రికవరీ చేయాలని అధికారులు ఆదేశించారు.

## సంక్షేమ పదకాలే జగన్ లక్ష్యం



**వరికుంటపాడు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**ః సంక్షేమపదకాలతో ప్రజలను ఆర్థికంగ నిలబెట్టడమే ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అక్ష్యమని ఉదయగిరి శాసన సభ్యుడు మేకపాటి చంద్రశేఖరరెడ్డి అన్నారు .గురువారం మండలంలోని డక్కనూరు గ్రామ పంచాయతీలో గడప,గడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎం.ఎల్.ఎ మేకపాటి పాల్గొని సంక్షేమపదకాల కరదీపికలను ప్రజలకు అందజేశారు. గ్రామస్తుల సమస్యలను అడిగితెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామంలో భూమి లేనివారందరికి త్వరలోనే భూములందించేల కృషిచేస్తామన్నారు. ముఖ్యమంత్రి ఎన్నో సంక్షేమపదకాలను చేపట్టి ప్రజలను ఆర్థికంగ చేయూతనిస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ వుండేల సుబ్బారెడ్డి, ఎం.పి.డి.ఒ విజయభాస్కర్‌రావు, తహసిల్‌దార్ అబ్దుల్‌హమీద్‌మండల వై.సి.పి కన్వీనర్ అంద్ర బాలగురువారెడ్డి, జట్.పి.టి.సి సభ్యులు రావెళ్ళ నాగేంద్ర, సొసైటి అధ్యక్షులు కామేపల్లి వెంకటరత్నం, వై.సి.పినేతలు పెండ్యాల తిరుపతయ్య, పుల్లయ్యనాయుడు, మస్తానయ్య, సిచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శనగపంటలో పొలంబడి

వరికుంటపాడు, ఫిబ్రవరి2, ప్రభాతవార్తః మండలంలోని విరువూరు రైతుబరోసకేంద్రం పరిదిలో ఎ.ఒ కిరణ్ ఆద్వర్యంలో శనగపంటలో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో బాగంగ శనగపంటను పరిశీలించి పెట్టుబడులు తగ్గించడం పర్యావరణ సమతుల్యత పాటించేల వివరించారు. రైతులు అదికదిగుబడి కొసం పాటించాల్సిన సూచనలు సలహాలు తెలిపారు. ప్రతిరైతు భూసార పరీక్షలను తమపొలంలో నిర్వహించుకొని ఏపంటను వేయాలో నిర్దారించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సాంకేతికాదికారి విజయరాజు, వి.ఎ.ఎలు శారధ, శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

## కావలి రాజకీయ చరిత్రలో చూడని, ఎరగని దోపిడీ చేసిన ఎమ్మెల్యే ప్రతాప్



**కావలి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** కావలి నియోజకవర్గ రాజకీయ చరిత్రలో ఇప్పటి వరకు ఏ ఎమ్మెల్యే చేయని, చూడని దోపిడీ దారుణాలు కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాలనలో చేసిన చూపించిన ఘనత ఆయనకే దక్కిందని తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తీవ్ర స్థాయిలో అవినీతి,అక్రమాల ఆరోపణల విమర్శలు సంధించారు. కావలి టిడిపి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాలేపాటి మాట్లాడారు. ప్రతాప్‌కుమార్‌రెడ్డి నాలుగేళ్ళ పాలనలో కావలి నియోజకవర్గంలో రెండు కోట్ల క్యూబిక్ మీటర్ల గ్రావెల్‌ను అక్రమంగా, చట్టవిరుద్ధంగా తరలించి వందలాది కోట్ల రూపాయలు ఆయన, ఆయన అనుచరులు బహిరంగ దోపిడీ చేశారని తెలిపారు. ఈ 2 కోట్ల క్యూబిక్ మీటర్ల గ్రావెల్‌కు ఎంత సీనరీ కట్టారో ఈ ఎమ్మెల్యే చెప్పాలని డిమాండ్ చేశారు. కావలి నుంచి బెంగుళూరుకు వెళ్లి వేలాది కోట్ల రూపాయలు గడించిన ఈ ఎమ్మెల్యేకు ధనదాహం ఎప్పటికి తీరుతుందని ఆయన ప్రశ్నించారు. ఈ అక్రమ గ్రావెల్ తరలింపు వల్ల వందలాది కోట్ల రూపాయలు ప్రభుత్వ ఆదాయానికి సీనరీ రూపంలో భారీగా గండిపడిందన్నారు. 2019 సంవత్సరం నుంచి ఇప్పటి దాకా వందలాది ఎక రాలలో గ్రావెల్ తోడి 15 అడుగుల గుంతల తీసిన వాటిపై గూగుల్ సర్వే చేయిస్తే ఈ ఎమ్మెల్యే బాగోతం బట్టబయలవు తుందన్నారు. ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి చెప్పే నీతి కథలు ప్రజలు నమ్మరన్నారు. కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి కట్టించుకున్న ఇంటి స్థలాన్ని ఎవరిని భయపించి తీసుకున్నారో అందరికి తెలుసునన్నారు. కాలువను ఆక్రమించుకొని ఇల్లు కట్టుకున్న ఈ ఎమ్మెల్యే నీతి కథలు వల్లించడం సిగ్గుచేటన్నారు. బుధవారం రోజున కావలి నియోజకవ ర్గంలోని దగదర్తి, బోగోలు మండలాల్లో వున్న గ్రావెల్ క్వారీలను టిడిపి మాజీ మంత్రి, పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, నెల్లూరు పార్లమెంటు పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ మాజీ డైరెక్టర్ తాళ్ళపాక అనూరాధతో తాను పరిశీలించడం జరిగిందన్నారు. తడకలూరులో 15 ఎకరాలు, ఉలవ పాళ్లలో 35 ఎకరాలు, విమానాశ్రయానికి కేటాయించిన భూముల్లో 15 అడుగుల లోతులో గ్రావెల్ తరలించడంతో భారీగా గుంతలు ఏర్పడ్డాయన్నారు. కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఆయన అనుయాయులు ఈ అక్రమ గ్రావెల్ దోపిడీకి పాల్పడి ధనార్జనకు మరిగారన్నారు. అడ్డు చెప్పిన వారిపై రౌడీయిజం,దాడులుచేసి కేసులు బనాయించి హింస్తున్నారన్నారు.

బోగోలు మండలంలో బిట్రగుంట పోలీస్ స్టేషన్ సమీపంలో రోడ్డుకు ఇరువైపుల 15 అడుగుల ఎత్తులో గ్రావెల్ తవ్వకాలు జరిగాయన్నారు. వీటికి ఆధారాలు కావాలంటే గూగుల్ మ్యాప్స్, శాటిలైట్ పిక్చర్స్‌ను అధికారులు తీసుకుంటే ఎవరు ద్రోహులో, దోపిడీదారులో తెలిసిపోతుందన్నారు. ఎస్టీ కాలనీలకు గ్రావెల్ కోసం వంద ట్రిప్పులు గెక్కొని తీసుకున్నారని ఎమ్మెల్యే చెప్పడం హాస్యాస్పదంగా వుందన్నారు. అక్రమ గ్రావెల్ తరలింపుపై వివిధ శాఖల అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా చర్యలు చేపట్టకపోవడం బాధాకరమన్నారు. కావలి ఎమ్మెల్యే, ఆయన అనుచరుల మైండ్ గేమ్స్‌కు, తాటాకు చప్పుళ్లకు భయపడే ప్రసక్తే లేదని మాలేపాటి తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. అభివృద్ధిపై కానీ, గ్రావెల్ అవినీతిపై కానీ బహిరంగ చర్చకు సిద్ధంగా వున్నానని ఆయన ఎమ్మెల్యేకు సవాల్ విసిరారు. కావలి పట్టణంలో 150కి పైగా అక్రమ లేఅవుట్లు రాజ్యమేలుతున్నాయన్నారు. ఈ లేఅవుట్లకు ఎక్కడి నుంచి గ్రావెల్ తోలారో, ప్రభుత్వానికి ఎంత డబ్బులు కట్టారో దమ్ముంటే ఈ ఎమ్మెల్యే చెప్పాలని హెచ్చరికలు చేశారు. స్మశాన వాటికలను, గుంతల్ని, చెరువుల్ని, నీటి పారుదల కాలువల్ని ఆక్రమించి అక్రమ లేఅవుట్లు వేస్తే అధికారులు ఏమి చేస్తున్నారని మాలేపాటి ప్రశ్నించారు. ఈ అక్రమ లేఅవుట్లపై వేలాది కోట్ల వ్యాపారం జరిగిందన్నారు.

కావలి నియోజకవర్గ ప్రజలు గమ నిస్తున్నారని తగిన సమయంలో బుద్ధిచెప్పేందుకు సిద్ధంగా వున్నారని హెచ్చరించారు. ఈ సమావేశం లో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, కావలి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి ఏగూరి చంద్రశేఖర్, ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆత్మకూరి నాగరాజు, జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరినాయుడు, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ మస్తాన్, కార్యదర్శి ఖాదర్‌బాషా, ఐటిడిపి రాష్ట్ర పార్టీ కార్యదర్శి కంచర్ల రఘు, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు అక్కిలిగుంట సూర్యప్రకాష్, టిడిపి పట్టణ మహిళా అధ్యక్షురాలు ద్రోణాదుల వాసంతి, టిడిపి నాయకులు శానం హరి, వేణు, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి పాలనలో అర్హులైన వారికి మంజూరైన పట్టాలు నిలిపివేసి అన్యాయం చేశారు

**కావలి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** తెలుగుదేశ ప్రభుత్వ పాలనలో అర్హులైన వారికి మంజూరైన పట్టాలు ఇవ్వకుండా అన్యాయానికి గురి చేశారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి దుయ్యబట్టారు. ఆ మంజూరైన పట్టాలు ఇప్పుడైనా ఆ అర్హులకు అందేలా కావలి ఆర్డీవో శీనానాయక్‌తో మాట్లాడం జరిగిందని ఆయన తెలిపారు. గురువారం దగదర్తి, బోగోలు మండల నేతల, రైతులతో ఎమ్మెల్యే ఆర్డీవో కార్యాలయానికి వెళ్లారు. వారి సమక్షంలో ఆర్డీవోతో చర్చించారు. అనంతరం ఆయన ఆర్డీవో కార్యాలయ ఆవరణలో మీడియాతో మాట్లాడారు. గత తెలుగుదేశ పాలనలో సిజెఎఫ్ భూములు, అసైన్‌మెంట్ భూములు అర్హులైన వారికి పట్టాలు రాశారన్నారు. అయితే తెలుగుదేశం పార్టీ నేతలు ఆ పార్టీకి చెందిన వారికే పట్టాలు ఇచ్చారన్నారు. వైసిపికి చెందిన వారికి మంజూరైన పట్టాలు ఇవ్వకుండా నిలిపివేశారన్నారు. వారిని ఎంతో ఇబ్బందిపెట్టారన్నారు.

దగదర్తి, బోగోలు, కావలి రూరల్ మండలాలకు చెందిన అర్హులైన వారి పట్టాలు నిలిపివేసి వారి అభ్యున్నతికి గండికొట్టారన్నారు. ఇది చాలా అన్యాయం, దారుణమన్నారు. మంజూరైన వారికి నిలిపివేసిన పట్టాలు వెంటనే అందజేయాలని ఆర్డీవో శీనానాయక్‌ను కోరడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో దగదర్తి ఎంపిపి తాళ్ళూరు ప్రసాద్‌నాయుడు, కావలి ప్రముఖ రియల్టర్ జనిగర్ల మహేంద్రయాదవ్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## చితికిపోతున్న చిరు వ్యాపారులు



**నెల్లూరు జనవరి 2, ప్రభాతవార్త-వైద్యం** వైకాపా ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలతో చిరు వ్యాపారులు చితికిపోతూ, వారి జీవన విధానం అస్తవ్యస్థంగా తయారైందని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ ఇన్ చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి సతీమణి కోటంరెడ్డి.సంధ్య ఆవేదన వ్యక్తంచేశారు. గురువారం నగరంలోని 6వ డివిజను పప్పులవీధిలో సంధ్య ఇదేం ఖర్మ-మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సంద౯్భంగా ఆమె అ క్కడి వ్యాపారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లా డుతూ ప్రభుత్వ విధానాలతో చిన్న, చిన్న వ్యాపారు లకు పూట గడవడం కూడా కష్టంగా మా రింద న్నారు. వైసీపీ వేస్తున్న పన్నులతో వారి జీవన విధానంలో అనేక మార్పులను తీసుకొచ్చిందన్నారు. పేదల జీవితాలు అస్తవ్యస్థంగా తయారైయ్యా య న్నారు. ఇలాగే కొనసాగితే చిరు వ్యాపారుల కుటుం బాలు రోడ్డునపడే పరిస్థితులు నెలకొంటాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు సైతం వ్యా పారులను ఇ బ్బందులకు గురి చేస్తున్నారని ఆరో పించారు. చిరు వ్యాపారులు బాగుండాలంటే టీడీపీకి అధికారంలోకి తప్పక రావాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు కువ్వారపు.బాలాజీ, కప్పి ర.రేవతి, కొమారి .విజ య మ్మ, నారా.శ్రీనివాసు ల ునాయుడు, కొండ.ప్రవీణ్, దర్శి.హరికృష్ణ, కొల్లూరి .విజయ, మెడ.శ్రీనివాసులు, రాయపు.ప్రసాద్, చంద్రవర్మ, ధూగినేని,రవిబాబు, ముజ్జు, గుత్తా.అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలతో సతమతమవుతున్న పట్టణ ప్రజలు



**కావలి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** కావలి పట్టణంలో ప్రజలు వివిధ సమస్యలతో సతమతమవుతున్నారని కావలి ఎమ్మెల్యే, మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు దుయ్యబట్టారు. ఇదేమి ఖర్మ ఈ రాష్ట్రానికి అన్న కార్యక్రమంలో భాగంగా గురువారం కావలి పట్టణ 39వ వార్డు సంకులవారితోటలో ఇంటింటికి టిడిపి కరపత్రాలను పంపిణీ చేశారు. వైసిపి అరాచక పాలనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాలేపాటి మాట్లాడారు. దోపిడీ తప్ప అభివృద్ధి చేతగాని పరిపాలన సాగిస్తున్న కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మున్సిపల్ అధికారులపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ ప్రాంతంలో డ్రైనేజి సమస్యతో దోమల ఉధృతితో చిన్నారులకు, పెద్దలకు డెంగ్యూ, మలేరియా వ్యాధులు సోకుతున్నాయన్నారు. ప్రజలు వైద్యశాలల చుట్టు తిరగకలేక తల్లడిల్లిపోతున్నారన్నారు. ఈ ప్రాంత ప్రజలు సమస్యలపై గగ్గోలు పెడుతున్నారన్నారు. రాష్ట్రంలో సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలని ఆనాడే ప్రజల సమస్యలు తీరుతాయని మాలేపాటి చెప్పారు. రాష్ట్ర భవిష్యత్ కోసం అహర్నిశలు కష్టప డుతున్న నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా గద్దె నెక్కించాల్సిన అవసరం ఎంతైనా వుందని మాలేపాటి పిలుపునిచ్చారు. టిడిపి నేతలు గుత్తికొండ కిషోర్‌బాబు, ద్రోణాదుల వాసంతి, వెంకట్రావు, తోట కళ్యాణ్, షేక్ రఫీ, బూసి రాజేష్, కె.మనోజ్, ఖాదర్ ఆలి, శ్రీలక్ష్మి, అశ్వని, మున్నీ, జయంపు లీలావతి, లక్ష్మి, అరుణ, బీబీజాన్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మామిడి రైతులకు శిక్షణా తరగతులు




ఉలవపాడు, ఫిబ్రవరి2, ప్రభాతవార్త కేంద్రియ సమగ్ర సస్యరక్షణా కేంద్రం విజయవాడ వారు ఉద్యానశాఖ నెల్లూరు ఉలవపాడు మండల ఉద్యానశాఖఅధికారిచే రైతుస్ఫూర్తి ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆధ్వర్యంలో రైతులకు మామిడి రైతులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. పూత, పిందె దశలో తెగుళ్ళను ఎలా నివారించాలి అనే శిక్షణా తరగతులు నిర్వహించుటకు విచ్చేసినఅగ్రికల్చర్ ప్లాట్ క్వారెంటైన్ అధికారి ఓ.వీరబాబు, మండల ఉద్యాన అధికారిని బి.జ్యోతి, ఎంటమాలజిస్ట్ డాక్టర్‌కె.దక్షణామూర్తి,¯ ఽ.సురేష్‌లను రైతు స్ఫూర్తి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వై.బాలచంద్ర రైతుస్ఫూర్తి కార్యాలయానికి సాధరముగా ఆహ్వానించి వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సోదరులు వారి పంటలపై వచ్చు తెగుళ్ల, వాటి నివారణకు ఏ విధమైన చర్యలు తీసుకోవాలి అనే అంశంపై శాస్త్రవేత్తల ద్వారా సమాచారం రైతులకు తమ ఎఫ్‌పిసి ద్వారా ఉచిత శిక్షణా అందిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క రైతు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## బద్దిపూడిలో జగనన్న శాశ్వత భూమి హక్కు పధకం

**ఉలవపాడు, జనవరి31, ప్రభాతవార్త** ఉలవపాడు మండలం బద్దిపూడిలో జగనన్న శాశ్వత భూమి హక్కు పథకం అమలు పరుస్తున్నట్లు తహశీల్దార్‌మహ్మద్ హుస్సేన్ తెలిపారు. ఇందుకోసం మంగళవారం గ్రామ సచివాలయంలో రైతుల కోసం అవగాహన సదస్సు నిర్వహించారు. భూ రక్ష పథకం అమలు చేయడానికి రైతులు సహకరించాలని కోరారు. భూములన్నీ రీసర్వే చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్క రైతు తమ పొలం వద్దకు వచ్చి అధికారులు అడిగిన వివరాలు అందించి హద్దులు చూపించాలని కోరారు.

## నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి



**కోవూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : జ**గనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్న కాంట్రాక్టర్లు ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలతో పాటు నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరు మండలం గాంధీ గిరిజన సంఘం జగనన్న కాలనీలో జరుగుతున్న నిర్మాణాలను గురువారం హౌసింగ్ ఏఈ భాస్కర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపట్టే నిర్మాణాలు నిర్దేశించిన గడువు లోగా పూర్తిచేసేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. లబ్దిదారులు కూడా ఇళ్ల నిర్మాణాలు చేసే సమయంలో క్యూరింగ్, తదితర అంశాలపై వారుకూడా సహకరించాలన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు ఉన్నారు.